# కథావేదిక

మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం

వారంరోజుల నిరంతర శ్రమతో గడప గడప తిరిగి నమూనాలు సేకరించి 'ఆవకాయ' అనే యజ్ఞాన్ని పూర్తి చేసాడు సుబ్బారావు.

"ఏమండీ కాఫీ" అంటూ కాఫీ కప్పుతో వచ్చింది సావిత్రి. ఆమె చేతి కాఫీ తాగుతూ రిలాక్స్ అవుతుండగా "సుబ్బా...సుబ్బా" అన్న కేక వినబడింది.

# ఆఖరి ఘట్టం

-ఏపూరి శంకరరావు



కేకతోపాటే దాని తాలూకు మనిషి కూడా దర్శనమిచ్చాడు. ఆయన్ని చూసి మరో కాఫీ కోసం లోపలకు వెళ్లింది సావిత్రి.

"ముక్కుపుటాలు అదిరిపోతున్నాయి. ఏమిట్రా ఆ ఘాటు?" గోవిందం దిక్కులు చూస్తూ ప్రశ్నించాడు.

"ఆవకాయ పెట్టాను మామయ్యా" అన్నాడు.

"మీ ముసల్ది పోయినా ఆవకాయ ఘాటు వదల్లేదన్నమాట" కాస్త విసుగ్గానే అన్నాడు.

బామ్మ అంటే ఆయనకు పడదు.

ఆవిడ కాలం చేసాకే ఈరోజే ఇంట్లోకి వచ్చాడు.

కాఫీ కప్పుతో వచ్చింది సావిత్రి.

గోవిందానికి కాఫీ కప్పు అందిస్తూ "బాగున్నారా బాబాయిగారూ" అంది.

"ఆ... బాగున్నానమ్మా... ఏవో రెండు పనులు ఉన్నాయిరా.. వాటిని పూర్తి చేసుకుని వస్తాను. నువ్వు ఉన్నావో లేదోనని చూసి పోదామని వచ్చా. గంట తరువాత వస్తాను. ఎటూ వెళ్లవుగా?" అన్నాడు గోవిందం.

"నేనెటు వెళ్తాను మామయ్యా?" అన్నాడు సుబ్బారావు.

"సావిత్రీ! సమయానికొచ్చాడు గోవిందం మామయ్య. ఆవకాయకు తొలి గెస్ట్ ఆయనే" అంటూ ఆనందపడిపోయాడు సుబ్బారావు.

రుచులు తెలియని సుబ్బారావు ఏదయినా రుచి చూసి చెప్పాల్సింది సావిత్రి మాత్రమేకానీ ఆయనగారి ఆవకాయ మీద ఆది నుంచి అనుమానంగానే ఉన్న ఆమె ఎలా భగవంతుడా అనుకునే సమయంలో ఆపద్బాంధవుడిలా వచ్చి ఆదుకున్న గోవిందం బాబాయికి మనస్సులోనే కృతజ్ఞతలు తెలుపుకుంది.

★★★

పచ్చళ్ల ప్యాకేజీలన్నీ పూర్తయ్యాయి. పంపవలసిన వారి లిస్టు తయారయ్యింది.

నాలుగు స్టేజీల్లో పంపిణీ జరగాలి. మొదటి లిస్టు లోకల్ బంధువర్గం. రెండవ లిస్టు స్టేట్ వైజ్ బంధువర్గం, మూడవ లిస్టు దేశవ్యాప్తంగా వున్న వాళ్ల నాలుగవది విదేశాల్లో ఉన్న బంధువర్గం... ఇలా నాలుగు విడుదల పంపిణీ చేస్తూ ఖండాతర ఖ్యాతి గడించింది సుబ్బాయమ్మ అనే నామధేయంగల సుబ్బారావు బామ్మ.

ఆమె ఖండాంతర ఖ్యాతిని కొల్లగొట్టాలని నానారకాలుగా తంటాలుపడి వివిధ రకాల టీవీ ఛానెల్స్, పుస్తకాలు చేయి తిరిగిన వాళ్ల నుండి సేకరించిన విషయాలతో ఓ సరికొత్త ప్రయోగం చేస్తే తయారయింది ఆవకాయ.

ప్రారంభోత్సవానికి అనుకోకుండా వచ్చిన అతిథి గోవిందరావు. భారీ విగ్రహం, విగ్రహానికి తగ్గ నిగ్రహం, అప్పుడప్పుడూ అవధులుదాటే ఆగ్రహం...వెరసి గోవిందం మూర్తీభవించిన రూపం. గోవిందం మామయ్య అంటే పంచ ప్రాణాలు సుబ్బారావుకి.

గోవిందానికీ అంతే. ఎవరి మాటా వినని ఆయన సుబ్బారావు మాటకు మాత్రం మంత్రముగ్ధుడై పోతాడు.

ఇంతకాలం ఆస్తి తగాదాలవల్ల బామ్మకూ గోవిందానికి గొడవలు వచ్చి ఇంటికి రావడం మానేసాడు. ఆమె మరణానంతరం ఇంతకాలానికి వచ్చాడు.

సుబ్బాయమ్మగారింట్లో ఆవకాయ పచ్చడంటే నాలిక కోసుకునే వారిలో ఆయనొకడు. అంతర్గత శత్రుత్వం కారణంగా ఆవకాయతో సంబంధం తెగిపోయింది.

★★★

"రంగు, ఘాటు చూస్తుంటే అదిరిపోతోందిరా సుబ్బూ... నాకొక్కడికే వడ్డించావేం. మీరు రండి" అన్నాడు గోవిందం అన్నం కంచంవైపు ఆశగా చూస్తూ.


"లేదండీ బాబాయిగారూ మేము ఇందాకే తిన్నాం" అంది సావిత్రి.

"అదేంటి?" ఆశ్చర్యంగా అడిగాగడు గోవిందం.

"ప్రారంభోత్సవానికి ఓ మంచి అతిథిని ఆహ్వానించాలనుకుని అన్నం తిని బయల్దేరబోతుండగా ఇంతలో అనుకోకుండా నువ్వు వచ్చావు. నువ్వుండగా వేరే వాడెందుకని ఆగిపోయాను. ఏమీ అనుకోకు మామయ్యా" ప్రాధేయపూర్వకంగా అర్థించాడు సుబ్బారావు.

"పోన్లేరా... అపాటి గౌరవమిచ్చావు" అంటూ ఆవకాయను ఓ పట్టుబట్టడానికి నడుం బిగించాడు.

మధ్యమధ్యలో ఆయన మెచ్చుకుంటుంటే సుబ్బారావు ఆనందం అవ



## నటనలో శిక్షణ

తెలుగులో ఆ తర్వాత తమిళంలో తనదైన క్రేజ్‌ని సొంతం చేసుకున్న సిమ్రాన్ పెళ్లి చేసుకుని కొడుకు తల్లయిన తర్వాత తిరిగి సినిమాల్లోకి వచ్చి ఫెయిలైంది. టీవీలోనూ సరయిన అవకాశాలు లేవామెకి. సొంతంగా చిత్ర నిర్మాణం చేద్దామనుకుంది గానీ ఎందుకొచ్చిన రిస్కు అనుకుని ఆ ఆలోచననూ మానేసినట్టే. ఇప్పుడు తాజాగా వినిపిస్తున్నదేమిటంటే- ఓ యాక్టింగ్ స్కూల్‌ని ఆరంభించాలనుకుంటోందిట సిమ్రాన్. నటనలో శిక్షణ ఇచ్చే ఈ స్కూలుని చెన్నయ్‌లోనే ప్రారంభిద్దామనుకుంటోందిట.



ధులు దాటింది.

మాటల్లో అవధులు దాటి ఆరగించాడు గోవిందం. బ్రేవ్‌మని త్రేనుస్తూ బామ్మ ఫోటో వంక చూస్తూ "చూసావుటే ముసలీ... మీ ఇంటికొచ్చి ఆవకాయ తొలిముద్ద తిన్నాను" అంటూ మీసం మెలివేసాడు. ఆ సమయంలో బామ్మ ఫోటో ఓ ప్రక్కకు ఒరిగిపోయింది. "చూసావుటే నా డైలాగ్ డెలివరీకి ముసల్ది ఎలా ఒరిగిపోయిందో" అన్నాడు మరింత గర్వంగా మీసం మెలివేస్తూ గోవిందం.

మామా అల్లుళ్లు ఇద్దరూ నవ్వుకున్నారు. సావిత్రికెందుకో మనసులో ఏ మూలో ఏదో అనిపించినట్లయింది. కానీ అదేంటో అర్థం కాలేదు ఆమెకు.

"మామయ్యా... ఓ గంట రెస్టు తీసుకో. నీ చేతులమీదుగానే తొలి బట్వాడా జరగాలి" అన్నాడు సుబ్బారావు.

"ఓకే" అంటూ బెడ్‌ను అధిరోహించాడు.

పంపిణీదారుల లిస్టులో ఎవరెవర్ని పిలవాలి అని లెక్క వేసుకోవడానికి సుబ్బారావు సమాయత్తమయ్యాడు.

***

ఓ అరగంట కష్టపడి ప్రాధాన్యత లిస్టు తయారు చేసుకుని ప్రారంభం పిలుపు కూడా మామయ్యతో చేయించాలని బెడ్రూంలోకి నడిచాడు.

బెడ్‌మీద మామయ్యలేడు. ఆయనకు నాకంటే తొందరెక్కువ. అప్పుడే నిద్ర లేవడం, లేచి తయారుకావడానికి బయలుదేరాడేమో అనుకున్నాడు.

"సావిత్రీ! మామయ్య చూసావా మనకంటే ముందే ప్రారంభోత్సవ కార్యక్రమానికి తయారవ్వాలని తహతహలాడుతున్నాడు" అన్నాడు సుబ్బారావు.

"ఏమిటీ తహతహలాడడం అరగంట నుండి విలవిలలాడిపోతుంటేనూ" అంది సావిత్రి.

"విలవిలలాడిపోవడం ఏమిటి?"

"ఆవకాయ దెబ్బకు అదిరిపోయాడు" అని ఆమె అంటుండగా-

గోడలు పట్టుకుంటూ అడుగులో అడుగేసుకుంటూ నీరసంగా వస్తున్న గోవిందాన్ని చూసి సుబ్బారావు మనస్సు చలించిపోయింది. అంతలోనే మళ్లీ వెనుదిరిగాడు గోవిందం.

***

ఇంట్లో స్పృహ కోల్పోయిన గోవిందానికి హాస్పిటల్‌లో డజనుకుపైగా సెలెన్లు ఎక్కించినా ఫలితం కలగకపోవడంతో మత్తులోకి పంపారు డాక్టర్లు.

ఇంట్లో ఉండగా శబ్దం రాకున్నా సైగలతో చెప్పడానికి ప్రయత్నించేవాడు ఇప్పుడదీలేదు. డాక్టర్‌గారు వచ్చేసరికి ప్రాణం లేచొచ్చింది.

"పరిస్థితి ఏమిటి డాక్టర్‌గారూ?" ఆత్రుతగా అడిగాడు సుబ్బారావు.

"24 గంటలు గడిస్తేగానీ ఏం చెప్పలేం. ఆయన జేబులో ఈ కాగితం కనిపించింది" అంటూ చేతిలో పెట్టాడు కాగితాన్ని డాక్టర్.

"నాయనా సుబ్బూ... ఆవకాయతోపాటు ముసలిదాని ఆత్మ కూడా లోనికి ప్రవేశించినట్లుంది. అణువణువూ పిండేస్తోంది. దీని దుంపతెగ చచ్చి ఈ రకంగా సాధిస్తోందేమో..." ఇంకా ఏదో రాయాలనుందేమో... కానీ రాసే శక్తి అంతటితో ఆగిపోయిందా లేఖ.

సుబ్బారావు అశ్రుపూరిత నయనాలతో గోవిందం మామయ్య వంక చూసాడు.

"ఏమండీ... ఆవకాయ ప్రారంభోత్సవం..." అంటూ ఆగిపోయింది సావిత్రి.


"ఈయన అవస్థ చూస్తుంటే అదెలా అడగబుద్ధి అయ్యింది. ఈయన బిల్లే తడిసి మోపెడయింది. ఊళ్లోవాళ్లకూ ఇలా జరిగిందంటే ఇంకేమైనా ఉందా?" అన్నాడు.

"మరయితే అంత ఆవకాయ పచ్చడి... దాని కోసం ఎదురు చూస్తే మనవాళ్లు..."

"చూడూ.. మరీ అంత అమాయకంగా అడుగుతావెందుకు? బ్రతికుంటే వాళ్ల తిప్పలు ఏవో వాళ్లు పడతారు. చూసావా చెట్టులా ఉండేవాడు చాప చుట్టలా ఎలా అయిపోయాడో" అని విచారంగా మామయ్య మంచం పక్కన కూర్చున్నాడు.

ఖండాంతర ఖ్యాతి గడించి అవసరమయితే పచ్చళ్ల వ్యాపారంలో ఓ వెలుగు వెలగాలనుకున్న తన ఆశలు మొగ్గలోనే వాడిపోతాయనుకోలేదు. తొలి ఘట్టంలోనే ఆఖరి ఘట్టం అంచులు చూస్తానని అనుకోలేదు అనుకుంటూ బాధపడిపోయాడు సుబ్బారావు.

★



## లాలూ-రబ్రీల గుడి

ఇటీవల రోహతస్ జిల్లాలోని అలంపూర్‌లో లాలూ ప్రసాద్ యాదవ్, రబ్రీదేవి దంపతులకి ఒక గుడి నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. ఈ గుడి నిర్మాణానికి లాలూ భక్తులు అప్పుడే యాభై లక్షల రూపాయలను పోగు చేసారుట. ఒక ఏడాదిలోగా కనీసం కోటి రూపాయలు నిధిగా సేకరించాలని కార్యకర్తల సంకల్పం. దీన్ని ప్రారంభించినవాడు ఆ వూరి పంచాయితీ మెంబర్, లాలూ పరమభక్తుడు రాజేశ్వర్ యాదవ్. ఆ గుడి కోసం అతని తల్లి కొంత స్థలాన్ని దానంగా కూడా ఇచ్చింది.

-చతుర్వేది

